3-1-2024

Office of the Chairman & Managing Director
04 JAN 2024
APSPDCL :: TIRUPATI

గౌరవనీయులు ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ వారి సమక్షమునకు-
చిరునామా 11-4-660 4వ అంతస్తు సింగరేణి భవన్ రెడ్ హిల్స్ లక్డీకాపూల్
హైదరాబాదు - 500004 వారి 10-12-2023 పత్రికాప్రకటన కు స్పందనగా-
సయ్యద్ పర్వేజ్, 5-39/2 బజారు వీధి, కార్వేటినగరం 517582
చిత్తూరు జిల్లా ఫోన్ నెం: 9441730925 ఆంధ్రప్రదేశ్
అను నాచే సమర్పించబడిన అభ్యంతరములు / సలహాలు.

సర్ - (1) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి "విద్యుత్ రిటైల్ అమ్మకపు టారిఫ్ ఉత్తర్వు" పేరిట ప్రతి సంవత్సరమూ సవివరంగా సుమారు 300 పేజీల పుస్తకం ప్రచురించి - వినియోగదారుల అభ్యంతరాలు / సలహాలు చెప్పిన వారికి చాలా గౌరవంగా పుస్తక ప్రచురణలు పంపుతుండేవారు. గత కొన్ని సంవత్సరాలుగా - అనగా 2021, 2022, 2023 సంవత్సరాలకు గానూ అలాంటి సమగ్ర సవివరమైన పుస్తకం అందుబాటులో రాలేదు. వినియోగదారుల ప్రశ్నలు మండలి జవాబులు, అభిప్రాయాలు చాలా చక్కగా పదే పదే చదువుకొని కంపెనీ భవిష్యత్తు కార్యక్రమాలపై ఆలోచించి దానికి మంచి అవగాహనగా మేము దానిని స్వాగతిస్తుండే వారము.

అలాంటి "పుస్తకం" ప్రచురణ చేయక, వినియోగదారులకు అందచేయకపోవటం వలన - విస్తృత వినియోగదారుల ఆలోచనలు, అవగాహన మేము తెలుసుకోలేకపోతున్నాము. "ఆన్‌లైన్" లో ఉంది, వెబ్‌సైట్ లో ఉంది - అంటే సరిపోదు. అందరికీ ఆ సౌలభ్యం అందుబాటులో లేకపోవచ్చు. కనుక - తప్పనిసరిగా పుస్తకముల ప్రచురణ అవగాహన కొరకు అందుబాటులో తేగలరని కోరుతున్నాము.

GM/Rec
4/1
EE/RAC
4/1
DEE/RAC
04/01

సరి —   

② ప్రభుత్వాలు – "బడుగు వారి జీవన ప్రమాణస్థాయి పెరిగి, వారు కూడా కొనుగోలు శక్తి పెరిగి – ఆనందంగా జీవించాలని" కోరుకుంటూ ఉంటాయి. W.H.O లాంటి అంతర్జాతీయ సంస్థలు కూడా "ఆనంద సూచి" ఆధారంగా ప్రభుత్వాల తీరును అంచనా వేయటం జరుగుతున్నది. ప్రజలందరూ చౌకగా, ఎక్కువగా విద్యుత్ పరికరాలు అనగా A.C, ఫ్రిజ్, మిక్సీ, వాషింగ్ మిషన్, ఓవన్ లాంటివి కలిగి ఉండటం నాగరికత పెరిగిందని భావించవచ్చు.

అయితే తద్విరుద్ధంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యుత్‌ను ఎక్కువగా వినియోగించనివ్వకుండా 0 - 30 యూనిట్ల వరకు స్లాబ్, తర్వాత

స్లాబ్‌లు పెట్టడం దారుణం..

మొదట 0 – 100 యూనిట్ల వరకు ,

101 నుండి 200 యూనిట్ల వరకు –

201 నుండి 300 యూనిట్ల వరకు – ఇలా కనీసం 100 యూనిట్లకు టారిఫ్ – స్లాబ్ పెట్టటం సమంజసంగా ఉంటుంది గానీ-

పేద వారికి 30 యూనిట్లు కంటే ఎక్కువ వాడకూడదు ఇలా స్లాబులు వేయటం ధర్మం కాదు – న్యాయం కాదు – సమంజసం కాదు.

కనుక – 0 to 100 , 101 to 200 , 201 to 300 యూనిట్లగా బిల్లులు స్లాబ్ పెడితే చాలా చాలా బాగుంటుంది.

గృహ విద్యుత్ వినియోగదారులకు ఇంటి సౌభాగ్యం కల్పించాలని కోరుతున్నాను.

సర్



(3) విద్యుచ్ఛక్తి చట్టము 2003 లోని సెక్షన్ 56 (2) ప్రకారము — "రెండేళ్ల తరువాత పాత బిల్లులు ఇవ్వకూడదు" అని చట్టంలో ఉన్నప్పటికీ - 2014 నుంచి 2019 వరకు వినియోగించిన వాటి, దానికి బిల్లులు కూడా చెల్లించి ఉన్నప్పటికీ ట్రూ అప్ [True-up] ఛార్జీలు వేయడం దారుణం. చట్టం ను అతిక్రమించినట్లు భావించాల్సి ఉంటుంది. కానీ మీరు తెలివిగా ఏమన్నా చేసి మీరు పెట్టిన చట్టాల నుంచి లొసుగులు తీసి True-up ఛార్జీలు విధించి — వినియోగదారులను ఇబ్బంది పెట్టడం, వారి నుంచి మరలా బిల్లులు వసూలు చేయడం — ఘోరమైన తప్పు. కనుక వెంటనే ట్రూ-అప్ True-up ఛార్జీల విధింపు మానండి. విద్యుత్ జరిగిన విషయాల మీద ఉన్నతమైన అధికారుల మీద చర్యలు తీసుకొని వారి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి తప్ప సామాన్య ప్రజానీకం, వినియోగదారుల మీద మీ ప్రతాపం చూపడం న్యాయం కాదు.

(4) నాణ్యమైన విద్యుత్ పేరిట మీరు సరఫరా చేసే విద్యుత్ — వలన ఫ్రిజ్ లు, వాషింగ్ మిషన్లు, T.V లు, మిక్సీలు, లాప్టాప్ లు, కంప్యూటర్లు పాడు కాకూడదు. మీ సరఫరా లోపం వలన పాడైపోతే దానికి మీరే జవాబుదారులు రిప్లేస్మెంట్ లేదా కొత్తవి తెచ్చి "కొనుగోలు" చేసి ఇవ్వాలని క్రొత్త చట్టం చేయాలి. వినియోగదారుల డబ్బుతో నడిచే కంపెనీ వినియోగదారుని నష్టంలో కూడా భాగం పంచుకోవడం న్యాయం!

(P.T.O)

(5) విద్యుత్ ఆదా చేసే దీపములు, ఫ్యాన్లు, నీటి మోటార్లు, తదితర పరికరములు అందించుటకు మీరు ఏం చర్యలు తీసుకొన్నారు?

వినియోగదారుల సౌలభ్యం మరియు విద్యుత్ పొదుపు కొరకు మీరు ఎన్నో .. జిల్లాకు కనీసం 4 లేదా 5 చొప్పున సూపర్ మార్కెట్లులాగా విద్యుత్ ఆదా చేసే పరికరాలు విక్రయించవచ్చు. ప్రస్తుతం కాంప్లెక్సులు చాలా పెద్ద పెద్దవి ఉన్నవి కనుక ప్రత్యేకంగా మార్కెట్లు ఏర్పాటు చేయించవచ్చు. తద్వారా ఉపాధి కల్పన, మరియు విద్యుత్ ఆదా పరికరములు వినియోగదారులకు సులభంగా అందివస్తవి.

(6) రాష్ట్రంలో దాదాపు కోటి సర్వీసులున్నప్పుడు - వాటి సమస్యలు కూడా అంతే మోతాదులో ఉంటవి. జిల్లా కేంద్రములలో "స్పందన" కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు, కనీసం మీరు నెలలో ఒక రోజైనా స్పందన కార్యక్రమాలు పెట్టి సమస్యల్ని పరిష్కరించుటకు కృషి చేయాలని మనవి.

ఇప్పటికే C.G.R.F, స్పందన కార్యక్రమాలు కార్యాలయంలో ఉన్నవని చెప్పవచ్చు. ఇంకనూ విస్తృతంగా దీనిని వినియోగదారుల చెంతకు తీసుకు రావాల్సిన అవసరం కలదు. ఈ విషయం పై మీరు దృష్టి సారించగలరని మనవి.

(7) ఎక్కడైనా వినియోగదారులు ఎక్కువ మంది ఉన్నచోట ప్రాథమికంగా
ఎరుగెత్తి తన విక్రయ కేంద్రాన్ని నెల కొల్పుతారు. ప్రస్తుతం టమోటాలు,
ఉల్లిగడ్డలు, తెల్లపాయలు ఇలా నిత్యావసర వస్తువులు బండ్ల మీద
తెచ్చి విక్రయించడం జరుగుతున్నది. మరి-
ఎక్కడ మంచి అపార్టుమెంట్ల సంస్కృతి పెరుగుతూ, ఒక్కో
అపార్టుమెంటులో 20 లేదా 30 లేదా 40 లేదా 50 లేదా 100
ఇండ్లు ఎక్కడ ఒకే చోట ఉన్న సర్వీసులు వారు (వినియోగదారులు)
కోరుతూ— సంస్థకు ఒక్క చోట నుంచే నెలకు లక్షల రూపాయల
కరెంటు బిల్లుల చెల్లింపు సాధ్యమౌతున్నప్పుడు వారికి —
సదుపాయము కల్పించడం కోసం ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టకపోగా
మరలా వారి వద్ద లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టించడం సమంజసం కాదు.

సమకూడిన వినియోగదారుల వలన సంస్థకు
వస్తు ప్రయోజనాలు కల్గుతున్నప్పుడు వారికి సహకరిస్తూ ట్రాన్స్‌ఫార్మర్లు
పెడితే మరింత వినియోగం పెరిగి బిల్లులు జమ అవుతాయి అన్న
విషయం మీ దృష్టికి వినయంగా తెస్తున్నాను.

(8) మొబైల్ చెల్లింపుల ప్రోత్సాహం కూడా కొరవడుతుంది.
మొబైల్ లో బిల్ డిస్ప్లే చేయడంతో ఎన్ని యూనిట్లు అనేది విషయం
కూడా తెల్పడం వలన - వినియోగదారుడు సమాచారాన్ని తెలుసుకో
గలుగుతారు. సమయం ఆదా అవుతుంది. చెల్లింపు సులభమౌతుంది
కనుక 'కరెంటు బిల్లు' మొబైల్ లో డిస్ప్లే చేయడానికి
వీలు అవుతుందేమో - పరిశీలన చేయగలరని - సలహా
సూచన - ఇస్తున్నాను. (P.T.O)

(9) చాలా వరకు పట్టణాలలో కరెంటు షాక్ల వలన, తీగెల వలన, అస్తవ్యస్తంగా వ్రేలాడే తీగెలు, అపార్టుమెంట్లకు 2 లేదా 3 అంతస్తు కట్టిన భవనాలకు - ప్రమాద భరితంగా తయారవుతుంటాయి. కనుక భూగర్భ లేదా కేబుల్ ద్వారా సరఫరాలకు శ్రీకారం చుడితే - వినియోగదారుల కెంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రజల్లో ప్రమాదం జరిగి సంఘటనలు చాలా తక్కువ అవుతాయి. ఇదివరలో కొన్ని పట్టణాలను సూత్రప్రాయంగా తీసుకొని కేబుల్ ద్వారా కరెంటు సరఫరా చేయ కోరుతున్నాను.

(10) 'సోలార్' ద్వారా విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పై మరింత దృష్టి సారించాలి. ప్రతి సంవత్సరం కొత్త ఇండ్ల నిర్మాణాలు లక్షలలో జరుగుతున్నవి కనుక — "పైకప్పు భాగమున ప్యానెల్" పద్ధతుల పై వారికి సరైన అవగాహన, ఆర్థిక సహాయం, సబ్సిడీల రూపంలో, నెలవారీ చెల్లింపుల రీతిలో — ఇలా ప్రోత్సహిస్తే - చాలావరకు విద్యుత్ ఉత్పత్తి పెంచుకొంటూ - కొరతను అధిగమించవచ్చు.

ఈ విషయంలో ప్రతి మండల కేంద్రములలో అవగాహన విద్యుత్ సంస్థ వారు యుద్ధ ప్రాతిపదికన చేయ గలిగితే క్రొత్తగా నిర్మిస్తున్న భవన యజమానులు ఈ సౌలభ్యాన్ని అందుకోగలరు.

11) "29-1-2024, 30-1-2024, 31-1-2024 తేదీలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాలలో పాల్గొన గలరు" అని ప్రకటనలో తెలియ చేసియున్నారు.

బహిరంగ విచారణలో పాల్గొంటున్న అభ్యంతరదారుల బట్టి మరియు వారి స్పందనను అనుసరించి రోజు వారి ప్రణాళికలో మార్పులు చేయబడును మరియు అవసరాన్ని బట్టి 01-02-2024 న కూడా బహిరంగ విచారణ కొనసాగింపు జరుగుతుంది.

7. బహిరంగ విచారణలో వీడియో సమావేశం ద్వారా పాల్గొను ఆసక్తి గల సభ్యులు తమ ఉద్దేశ్యాన్ని ముందస్తుగా డిస్కాంకు తెలియ చేస్తూ కమిషన్ కు నకలు సమర్పించవలెను.

ఈ పత్రికా ప్రకటన - చాలా బాగుంది.
అయితే మా అభ్యంతరం "బహిరంగ విచారణ" అన్న పదం
సమావేశపు గదిలో వీడియో ముందు జరగడం సమంజసం కాదు.
బహిరంగంగా జరగాల్సిన విషయం బహిరంగ సభలు, సమావేశాల
రూపంలో జరగాలి - లోతైన చర్చలు, భావ ప్రకటనా స్వేచ్ఛ కలిగి
బహిరంగంగా ప్రజా సదస్సులు, సంస్థ గురించి అవగాహనతో మాట్లాడాలి.
వినియోగదారుల సలహాలు, అభ్యంతరాలు నమోదు చేసుకోవాలి.
అధికారుల సమాధానాలు, భవిష్యత్తు ప్రణాళికలు తెలుప బడాలి.
కనుక వీడియో సమావేశం కాకుండా "బహిరంగ సమావేశం"
ఏర్పాటు చేయవలసిందిగా మరీ మరీ విన్నవించుకొంటున్నాను.

AP SPDCL కార్వేటి కార్యాలయమునకు అభ్యంతర ప్రతిని పంపిన ముఖ్యము జతపరుస్తున్నాను. అభ్యంతరములు వ్యక్తీకరించటానికి బహిరంగ విచారణ / విచారణ సమావేశము 29.1.2024 తేదీన స్వయంగా D.E. కార్యాలయము న 10 నిముషాల సమయము కేటాయించ వలసిందిగా కోరుచున్నాను.

నమస్కారములతో

భవదీయ వినియోగదారు

సయ్యద్ పర్వేజ్

From:

Syed Parvez

5-39/2 Bazaar St
Karvet nagar 517582
Karvet nagar post & Mandal
Chittoor Dist, A.P.

9441730925.

3-1-2024